# డిఎస్‌సి 2012 ఉపాధ్యాయులకు యుటియఫ్ శుభాకాంక్షలు

**2012 డిఎస్‌సి విజేతలుగా ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశిస్తున్న మీకు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) శుభాకాంక్షలు తెలుపుతోంది. మీ ప్రవేశంతో ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా సామర్థ్యం మరింత మెరుగుపడాలని, ఉపాధ్యాయ ఉద్యమానికి నూతన ఉత్తేజం అందించాలని ఈ వృత్తిలో మీరు రాణించాలని ఆకాంక్షిస్తున్నాము. విద్యార్థులు, తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ మంచి గుర్తింపు పొందాలని ఆశిస్తున్నాము.**

## రెగ్యులర్ స్కేలు పొందే అవకాశం మీదే !

**మొదటి నియామకంతోనే రెగ్యులర్ స్కేల్‌తో పూర్తి జీతాలు పొందే అవకాశం మీకే లభించింది. అసంబద్ధమైన అప్రెంటిస్ విధానంపై 15 సంవత్సరాల ఉపాధ్యాయ ఉద్యమం సాధించిన విజయాలన్నీ అందుకొంటున్నది డిఎస్‌సి 2012 ఉపాధ్యాయులే !**

1994లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రపంచబ్యాంక్ సంస్కరణలలో భాగంగా రెండు సంవత్సరాలు అప్రెంటిస్ విధానం ప్రవేశపెట్టి నామమాత్రపు స్టైపండు చెల్లించింది. ఉపాధ్యాయ నియామకాలలో ఈ వెట్టి చాకిరీ అప్రెంటిస్ విధానం రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) అప్పటినుండే పోరాటం ప్రారంభించింది. 2000లో నాటి టిడిపి ప్రభుత్వం రెండేళ్ళ అప్రెంటిస్ విధానాన్ని నాలుగేళ్ళు పెంచితే యుటియఫ్ మరియు రాష్ట్ర జె.ఎ.సి తరపున పోరాడి 2ఏండ్లకు కుదించడం జరిగింది. 1994,96,98,2000,2002,2002 (స్పెషల్) 2003,2006,2008 తొమ్మిది డిఎస్‌సిలలో 2లక్షలకు పైగా ఉపాధ్యాయులు అప్రెంటిస్ బాధలు అనుభవించారు. అప్రెంటిస్ ఉపాధ్యాయులకు సెలవుల దగ్గర నుండి రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా అన్ని రకాల సదుపాయాలు సాధన కోసం ఈ కాలమంతా యుటియఫ్ నిరంతర పోరాటం చేసి విజయాలు సాధించింది.

'అప్రెంటిస్ అంతం యుటియఫ్ పంతం' అనే ఏకైక డిమాండుతో గత నాలుగేండ్లుగా అవిశ్రాంత పోరాటాలు నడిపింది. యుటియఫ్, పిడిఎఫ్ ఎంఎల్‌సిలు 2008 పిఆర్‌సి కమీషన్ ఛైర్మన్ సి.ఎస్.రావు గారిని అప్రెంటిస్ రద్దుకు సిఫారసు చేయాలని కోరాము. మనం ఆశించినట్టుగానే ఉపాధ్యాయ వృత్తిపై అభిమానంతో సిఎస్ రావుగారు తమ నివేదికలో అప్రెంటిస్ రద్దుకు సిఫారసు చేసారు. పిఆర్‌సి సిఫారసు చేసినా, జెఎసితో అగ్రిమెంటు చేసుకొన్నా ప్రభుత్వం 2008 డిఎస్‌సి వారికి అప్రెంటిస్ విధానామే అమలు చేసింది. అప్రెంటిస్ రద్దు చేసి పూర్తి జీతాలు చెల్లించాలని ఇద్దరు పిడిఎస్ ఎమ్మెల్సీలు, కె.ఎస్.లక్ష్మణరావు, వై.శ్రీనివాసుల రెడ్డి మరియు యుటియఫ్ రాష్ట్రఅధ్యక్షులు ఎన్.నారాయణ 8రోజులు నిరవధిక నిరాహారదీక్షలు చేసారు. ఈ నిరంతర పోరాటాల ఫలితంగా 2012 డిఎస్‌సిలో (9డిఎస్‌సిల తర్వాత) అప్రెంటిస్ సర్వీస్ లేకుండా రెగ్యులర్ స్కేలుతో నియామకాలు జరగడం పట్ల యుటియఫ్ హర్షిస్తున్నది.

అదే విధంగా గత పిఆర్‌సిలలో జరిగిన నష్టాన్ని సరిచేస్తూ 9వ వేతన సంఘం ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలు సిఫారసు చేసింది. 70ఏండ్ల ఉపాధ్యాయ ఉద్యమం సాధించిన విజయాలకు ఈ రోజు మీరు వారసులవుతున్నారు. 10వ పిఆర్‌సిలో మెరుగైన వేతనాలు, హెల్త్‌కార్డులు తదితర డిమాండ్ల సాధనకోసం ఉద్యమాలు జరుగుతున్నాయి. ఇప్పటికాలో ప్రబుత్వ విద్యారంగం తీవ్రమైన సవాళ్ళను ఎదుర్కొంటున్నది. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు గణనీయంగా తగ్గిపోతున్నది. ప్రజలలో ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం సన్నగిల్లడంతోపాటు ప్రభుత్వం అనుసరించే ప్రైవేటు, కార్పొరేట్ అనుకూల విధానాలే అందుకు కారణం. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడం ఉపాధ్యాయులుగా మన బాధ్యత. అంకిత భావంతో విధులు నిర్వహించడంతో పాటు ప్రభుత్వ విద్యావ్యతిరేక చర్యలను ప్రతిఘటించాల్సిన అవసరం కూడా ఉన్నది. అందుకే యుటియఫ్‌లో సభ్యులుగా చేరి సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ విద్యా రంగరక్షణకు సంఘం చేస్తున్న పోరాటాలను బలపరచాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

## క్రొత్త టీచర్లు తెలుకోవల్సిన ముఖ్య విషయాలు

1. **నియామకపు ఉత్తర్వులు పొందిన తేదీ నుండి 15 రోజులలోపు సంబంధిత మండల విద్యాశాఖాధికారి/ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునికి జాయినింగ్ రిపోర్టు చేయాలి.**

   మండల విద్యాశాఖాధికారికి రిపోర్టు చేసిన వారు ఎంఇఓ సపోర్టింగ్ ఆర్డర్స్‌తో సంబంధిత పాఠశాలలో చేరాలి.

   ఎ) పాఠశాల విధులలో చేరే సందర్భంలో సివిల్ సర్జన్ చేత జారీ చేయబడిన ఫిజికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్, విద్యార్హత ధృవపత్రాలు సమర్పించాలి.

   బి) డిఎస్‌సి సెలక్షన్ సందర్భంలో కేటాయించబడిన మెరిట్ కం రోస్టర్ ర్యాంకు ప్రకారం సీనియార్టీ నిర్ణయించబడుతుంది.

కనుక నియామక ఉత్తర్వులు తీసుకున్న నాటి నుండి 15 రోజులలోపు ఎప్పుడు విధులలో చేరినా సీనియార్టీకి నష్టం లేదు. అయినా నియామక ఉత్తర్వులు పొందిన వెంటనే జాయిన్ కావటం మంచిది.

2. ఎ) క్రొత్త టీచర్లు సర్వీస్‌లో చేరిన వెంటనే సర్వీసు రిజిష్టర్ ప్రారంభించుకొనవచ్చును.
   బి) ఇప్పటికే ఎస్‌జిటి మరియు తత్సమాన క్యాడర్‌లలో పనిచేస్తూ స్కూల్ అసిస్టెంట్‌లుగా నియామకం పొందినవారు సంబంధిత క్యాడర్ నుంచి రిలీవ్ అయి కొత్త పోస్టుల్లో చేరాలి. అదే సర్వీసు రిజిష్టర్‌ను కొనసాగించవచ్చును.
   సి) నూతన ఉపాధ్యాయులకు ప్రారంభవేతనం ఎస్‌జిటి,ఎల్.పి, పిఇటిలకు రు.10,900-31550 పేస్కేలులో రు.10,900 స్కూల్ అసిస్టెంట్లకు రు.14,860 39540పే స్కేలులో రు.14,860 గా ఉంటుంది. డిఎ, హెచ్‌ఆర్‌ఎ, అదనంగా ఉ ంటాయి. సిసిఎ, ఏజన్సీ అలవెన్సులు ఆయాప్రాంతాలను బట్టి వర్తిస్తాయి.

3. ప్రతి సంవత్సరం క్యాలెండర్ ఇయర్ (జనవరి నుంచి డిసెంబర్)లో క్రింది సెలవులు పొందుతారు.
   ఎ) ఆకస్మిక సెలవులు (Casual Leave) 15 రోజుల
   బి) ప్రత్యేక ఆకస్మిక సెలవులు (Casual Leave) 7 రోజులు
   సి) మహిళలకు అదనపు ఆకస్మిక సెలవులు 5 రోజులు
   డి) నూతనంగా అపాయింట్ అయిన వారికి చేసిన సర్వీసుకు దామాషా ప్రకారము సిఎల్స్, ఎస్‌సిఎల్స్ ఇస్తారు.
   ఇ) సిఎల్స్‌ని అసిస్టెంట్ టీచర్లకు హెడ్మాష్టార్, హెడ్మాష్టార్లకు ఎంఇఓ/డిప్యూటీ ఇఓ మంజూరు చేస్తారు.

4. సంవత్సరానకి 20 రోజులు అర్ధవేతన సెలవు వుంటుంది. కాని ఈ సెలవు సర్వీసు క్రమబద్ధీకరణ జరిగిన తదుపరి మాత్రమే వినియోగించవలసి వుంటుంది. (రెండు సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత)

5. ప్రతి 6 నెలలకు 2 రోజులు చొప్పున సంవత్సరానికి 4 రోజుల సంపాదిత సెలవు ఇవ్వబడుతుంది. సర్వీసు క్రమబద్ధీకరణ జరిగిన తదుపరి మిగిలిన 2 రోజులు జమచేయబడతాయి.

6. ప్రత్యేక సందర్భాలలో వినియోగించుకోదగిన సెలవులు.
   ఎ) రక్తదానం చేసినప్పుడు ఒక రోజు ప్రత్యేక సెలవు మంజూరు చేయబడుతుంది.
   బి) బిడ్డలు లేని / ఒకే బిడ్డ కలిగిన మహిళకు అబార్షన్ సందర్భంలో 6 వారాలు సెలవు పూర్తి వేతనంతో మంజూరు చేయబడుతుంది.
   సి) 180 రోజుల ప్రసూతి సెలవు ఇద్దరు పిల్లల వరకు మంజూరు చేయబడుతుంది. ఈ కాలంలో ఏ నెల వేతనం ఆ నెల చెల్లించబడుతుంది. ఇందుకుగాను ముందుగా దరఖాస్తు చేసుకొనొ సెలవు మంజూరు చేయిచుకోవాలి.
   డి) పురుషులకు భార్య ప్రసవించిన సంరద్భంలో ఈ సెలవును భార్య ప్రసవ తేదికి 15 రోజుల ముందు నుండి ప్రసవించిన 6నెలలలోపు వినియోగించుకోవాలి. ఇద్దరు పిల్లల వరకు మంజూరు చేయబడుతుంది.15 రోజుల పితృత్వ సెలవు మంజూరు చేయబడుతుంది.
   ఇ) భార్య కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించుకున్న యెడల భర్తకు 7 రోజుల సెలవు పూర్తి వేతనంతో మంజూరు చేయబడుతుంది.
   ఎఫ్) ఉద్యోగంలో చేరిన అనంతరం ఉద్యోగి, అతనిపై ఆధారపడిన కుటుంబ సభ్యులు నిమ్స్/స్విమ్స్‌లోగాని, అత్యవసర పరిస్థితులలో గుర్తించబడిన ప్రైవేటు హాస్పిటల్స్‌లోగాని చికిత్స పొందితే రు. 2 లక్షల గరిష్ట పరిమితితో రీయింబర్స్‌మెంటు సౌకర్యం ఉంది.

7. ఎ) విధులలో చేరిన వెంటనే ఎంప్లాయి ఐడి కొరకు 3 సెట్లు నిర్ణీతనమూనాలో డిటిఓకు దరఖాస్తు చేసుకోవాలి.
   బి) కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం వర్తిస్తుంది. ఇందుకుగాను రెగ్యులర్ స్కేలు పొందే నాటికి సిపిఎస్ ఇండెక్స్ నెంబర్ (ఫోన్ నెంబరు) కొరకు డెప్యూటీ డైరెక్టర్, ట్రిజరీస్ వారికి 3 నిర్ణీతనమూనాలో సెట్లు దరఖాస్తు చేసుకోవాలి.

8. సిపిఎస్‌లో బేసిక్ పే + డిఎ మొత్తంలో 10% పెన్షన్ స్కీంలో చందాగా జయచేయబడి అంతేమొత్తం ప్రభుత్వంచే జమచేయబడుతుంది.

9. మొదటి నెల వేతనంలో రు50లు ఎంప్లాయిస్ వెల్‌ఫేర్ సభ్యత్వం మినహా యించబడుతుంది.

10. ముఖ్యమైన సర్వీసు విషయాలపై అవగాహన కోసం యుటియఫ్ 2013 డైరీని యుటియఫ్ బాధ్యులు ద్వారా పొందండి.

11. విద్యారంగంలోనూ, సమాజంలోనూ కలుగుతున్న నిరంతర పరిణామాలను తెలుసుకోవడానికి, అకడమిక్ కేరీర్‌ను అభివృద్ధి పంచుకోవడానికి సర్వీసు విషయాలు, ప్రభుత్వ ఉత్తర్వులను అవగాహన చేసుకోవడానికి ఐక్యఉపాధ్యాయ మాస పత్రికను చదవండి - చందారులుగా చేరండి.

ఉద్యమాభివందనములతో

**ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్**

.................... జిల్లా

...........................

**ది. 6.12.2012**